# ANDHRA CHRISTIAN COLLEGE: GUNTUR

## DEPARTMENT OF TELUGU

అంశం: జనరల్ తెలుగు సెమిస్టర్ –1 కోర్స్ –1: ప్రాచీన తెలుగు కవిత్వం

 అభ్యసన ఫలితాలు:-

కోర్సు విజయవంతంగా ముగించాక విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ప్రాచీన తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగు సాహిత్యంలో ఆదికవి నన్నయ్య కాలం నాటి భాష సంస్కృతులను, ఇతిహాస కాలం నాటి రాజనీతి విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు. 2.శివకవుల కాలంనాటి మత పరిస్థితులను, భాషా విశేషాలను గ్రహిస్తారు. తెలుగు నుడికారం, సామెతలు, లోకోక్తులు మొదలైన భాష అంశాల పట్ల పరిజ్ఞానాన్ని పొందగలరు.
   3. భారతం నాటి మత, ధార్మిక పరిస్థితులను, తిక్కన కవితా శిల్పాన్ని, నాటకీయతను అవగాహన చేసుకోగలరు.
   4. ఎఱ్ఱన సూక్తి వైచిత్రిని, ఇతిహాస కవిత్వంలోని విభిన్న రీతుల పట్ల అభిరుచిని పొందగలరు. శ్రీనాథుని కాలంనాటి కవితా విశేషాలను, మొల్ల కవితా విశిష్టతను గుర్తించగలరు.
   5. తెలుగు పద్యం స్వరూప స్వభావాలను, సాహిత్యాభిరుచిని పెంపొందించుకుంటారు. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషా సామర్థ్యాన్ని, రచనల మెళకువలను గ్రహించగలరు.

కోర్సు : 2 ఆధునిక తెలుగు సాహిత్యం

 అభ్యసన ఫలితాలు:-

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ఆంగ్లభాష ప్రభావం కారణంగా తెలుగులో వచ్చిన ఆధునిక సాహిత్యాన్ని, దాని విశిష్టతను గుర్తిస్తారు.
2. సమకాలీన ఆధునిక సాహిత్య ప్రక్రియలైన "వచన కవిత్వం, కథ నవల, నాటకం, విమర్శ"లపై అవగాహన పొందుతారు.
3. భావకవిత, అభ్యుదయ కవితా లక్ష్యాలను గూర్చిన జ్ఞానాన్ని పొందుతారు. అస్తిత్వవాద ఉద్యమాల పుట్టుకను, ఆవశ్యకతను గుర్తిస్తారు.
4. కథా సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యాన్ని పొందుతారు. సిద్ధాంతాల ద్వారా కాకుండా, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా సిద్ధాంతాన్ని సమీక్షించగలరు.
5. ఆధునిక తెలుగు కల్పనా సాహిత్యం ద్వారా సామాజిక, సాంస్కృతిక రాజకీయ చైతన్యాన్ని పొందుతారు.

కోర్సు : 3సృజనాత్మక రచన

 అభ్యసన ఫలితాలు:-

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్య అభ్యసనం ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు. వి
2. ద్యార్థులు భాషా తత్వాన్ని భాష యొక్క ఆవశ్యకతను భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి సామాజిక వ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానం అని తెలుసుకుంటారు. తెలుగు భాషలోని కీలకాంశాలైన వర్ణం – పదం – వాఖ్యాల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ వాగ్రూప – లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషా నైపుణ్యాలను మెరుగు పరచుకోగలరు.
3. భాషా నైపుణ్యాలను అలవరచుకోవడంతో పాటు వినియోగించడం నేర్చుకుంటారు. రచనా, భాష నైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు.
4. ప్రాచీన పద్య రచనతో పాటు ఆధునిక కవిత, కథ, వ్యాసం మొదలైన సాహిత్య ప్రక్రియల నిర్మాణాలకు సంబంధించిన సిద్ధాంత విషయాలను నేర్పడంతోపాటు వారిలో రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు.
5. సృజన రంగం ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.
6. అనువాద రంగంలో నైపుణ్యం సంపాదించగలర

తెలుగు విభాగం ప్రోగ్రామ్ ఔట్‌కమ్ తెలుగు

ప్రాచీన పద్యభాగాల పాఠాలను చదవడం ద్వారా11వ శతాబ్దం నుండి16 శతాబ్దం వరకు ఉన్న సమాజ పరిస్థితిని అవగాహన చేసుకుంటారు. సంపూర్ణ మూర్తిమత్వం రూపుదిద్దుకోవడానికి అవకాశం కలుగుతుంది. వివిధ కాలాలలో సాహిత్యంలో వచ్చిన మార్పులపై అవగాహన కలుగుతుంది.

 ఆధునిక కవిత్వం, ఆధునిక కథానిక, ఆధునిక నాటకం, ఆధునిక నవల, ఆధునిక విమర్శ మొదలైన ఆధునిక సాహిత్య ప్రక్రియలను అవగాహన చేసుకునే సామర్థ్యం కలుగుతుంది.

 వ్యాకరణ అభ్యాసం ద్వారా భాషలో పటుత్వాన్ని, ఉచ్చారణ, రచనలలో సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారు.

 ప్రచురణ మాధ్యమం, ప్రసార మాధ్యమాలలోనూ, అనువాద రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను పొందడానికి అవకాశం కలుగుతుంది.

 మానవ సంబంధాల గురించి సరైన అవగాహన కల్పించుకొని మృదుభాషణ నైపుణ్యం, భావ పటిమ కలిగి ఉంటారు.

స్పెషల్ తెలుగు

ప్రాచీన పద్యభాగంలోని పాఠాలను అభ్యసించడం వల్ల అభివ్యక్తి నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందుతాయి, సామాజిక సమస్యలపై అవగాహన ఏర్పడి వాటి పరిష్కారానికి చక్కటి ఆలోచనలు కలుగుతాయి.

 తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలైన నవల మొదలైనవాటి పఠణం ద్వారా ఆధునిక ప్రక్రియల ఆవిర్భావ వికాసాలను అవగాహన చేసుకుంటారు. రచనా విధానాన్ని అనుసరిస్తారు.

 కావ్యం, రసస్వరూపం గురించి అభ్యసిస్తారు. తద్వారా చందస్సు, సంధులు, సమాసాలు, అలంకారాలు వ్యాకరణంపై ప్రాథమిక అవగాహనతో భాషపై ఆసక్తిని పెంపొందించుకుని రచన నిర్మాణాన్ని కలిగి ఉంటారు.

ఆధునిక సాహిత్య ప్రక్రియల గురించి అవగాహనను జ్ఞానాన్ని పొందుతారు.

 అనువాదరంగంలో అభ్యసన ఆవశ్యకతను తెలుసుకుంటారు.

 సమాచార నైపుణ్యాలు మృదు నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలను స్థిరపరుచుకుంటారు.

- తెలుగు భాష, కళలు, సాంప్రదాయం, సాహిత్యాల పట్ల ఆసక్తిని అభిరుచిని పెంపొందించుకొని సృజనాత్మక రంగంలో వివిధ మాధ్యమాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటారు.